# విలువలు ఉన్న వ్యక్తిని రాజకీయ పార్టీలు గుర్తించాలి

## పత్రికా సమావేశంలో గంటా ప్రకటన

**తెర్లాం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** విలువలు ఉన్న వ్యక్తిని ఏ రాజకీయ పార్టీలైన గుర్తించాలని ప్రముఖ విద్యావేత్త సామాజిక రాజకీయ సాంఘిక మానవతా విలువలు కలిగిన వ్యక్తి గంటా అప్పలనాయుడు పత్రికా సమావేశంలో కోరారు. శనివారం తెర్లాం లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు విద్యావేత్తలకు ప్రాధాన్యత కల్పించాలని అన్ని వర్గాల వారిని ఆదరించే వ్యక్తిని గుర్తించాలని గంట అప్పలనాయుడు తమ ఆశాభావం వ్యక్తం చేశారు. 19 99లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం టిక్కెట్ ఖరారు చేసి మొదటి అభ్యర్థిగా జాబితాలో గుర్తింపు పొందిన గంట అప్పలనాయుడు సేవలో రాజకీయ పార్టీలు వినియోగించుకోవాలన్నారు .ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలలో పనిచేసిన అనుభవం పుష్కలంగా ఉంది. మంచి వాక్చాతుర్యం ప్రజలను ఆకర్షించే గుణం నీతి నిజాయితీలకు మారుపేరు మన చి క్కులు అన్న నానుడిని గుర్తెరిగి రాజకీయ పార్టీలు తమనీ ఆహ్వానించాలని ఆయన కోరారు. ఈరోజు రౌడీలు గుండాలు రాజకీయాలలో ఉంటే అరాచకాలు అక్రమాలు పెరిగిపోతాయి నీ అన్నారు పార్టీ పరువు ప్రతిష్ట దిగజారి పోతుందని అన్ని రాజకీయ పార్టీలు ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తుల కోసం అన్వేషించడం ఎంతైనా సముచితమన్నారు ప్రజల గుండెల్లో మంచి స్థానం సంపాదించాలంటే అనేక సామాజిక సాంఘిక రాజకీయ సేవలలో అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన అభిప్రాయపడ్డారు .విజయనగరం జిల్లా తెరాం మండలం లోచర్ల గ్రామానికి చెందిన సన్న కారు రైతు కుటుంబంలో జన్మించిన గంట అప్పలనాయుడు చదువుల తల్లి సరస్వతీ పుత్రుడు అని కొనియాడకు తప్పదు.. గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోయిదా సాంబశివరావు అప్పటి గవర్నర్ కుముద్బిన్ జోషి తదితరుల సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ 1999లో విజయనగరం జిల్లాలోని అప్పటి తెర్లాం నియోజకవర్గ అభ్యర్థి గంట అప్పలనాయుడు పేరు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఆ సమయంలో కుతంత్ర రాజకీయ దుష్ట శక్తులు ఆయనకు అడ్డు తగిలి ఆ అవకాశం దక్కనీయకుండా అడ్డుకున్నా యి.



ప్రజలకు సేవ చేయా లనే ఆశయం తో గంట అప్పలనాయుడు ఎన్ని ఆటంకాలు ఎన్ని పరిణా మాలు సంభవించిన మొక్కవోని ధైర్యం తో తనవంతుగా ఎన్నో సామాజిక సాంస్కృతిక సేవా కార్యక్రమా లలో భాగస్వాములై ప్రజల మన్నన లు పొందుతూ వస్తున్నారు. ఎంతోమంది వి ద్యార్థులకు విద్యా దానాన్ని అందిం చినగంట అప్పలనాయుడు దాతృత్వా న్ని మర్చి పోలేని ఆ విద్యార్థులు విదేశాలలో స్థిరపడి నేడు అతని సేవల కొనియా డుతూ రావడం విశేషం. ప్రతి సంవత్సరం కన్నతల్లిదండ్రుల పేరిట లోచె ర్ల గ్రామ నీరు పేద లకు వస్త్ర దానం అన్నదానం చేయడమే కాకుండా పేదల ప ట్ల తనకున్న సేవా దృక్పథాన్ని చాటుకుంటారు .స్థానిక ప్రజల ఆయన సేవ దృక్ప థాన్ని గౌరవిస్తూ కపటం తెలియని వ్యక్తిగా గంట అప్పలనాయుడు అని ప్రజలు చెప్పుకోవడం మ రో విశేషం. ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులను ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీ లు గుర్తించి విద్యావేత్త స్వార్థం లేని వ్యక్తి మంచి అనుభవం కలిగి న గంట అప్పల నాయుడుని స్వాగతించాలని జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నిక ల్లో అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానాన్నికి పోటీచేసెందుకు సిద్ధం గా ఉన్నారని అందుకు రాజకీయ పార్టీలు అలాంటి విద్యావేత్తను రాజకీయాల్లోకి తీసుకొని ప్రజ ల సేవ భాగ్యాన్ని కలుగజేసి స్వాగతించాలని ఆయన పత్రిక ము ఖంగా కోరుతు న్నారు .మరి అతను ఆశా కిరణాన్ని ఏ రాజకీయ పార్టీ స్వాగతిం చనుందో ..మరి అతను సేవలు ఏ విధంగా వినియోగించుకోనున్నారో..? వేచి చూడాల్సిందే..!

# భార్య మందలించిందని భర్త ఆత్మహత్య



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** మండలం లోని రేగ గ్రామానికి చెందిన కొచ్చెర్ల మోహన్ సాయి (20) అనే యువకుడు భార్య మందలించింది అని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఎల్ కోట ఎస్ ఐ గోపాల రావు అందించిన వివరాల ప్రకారం కొచ్చెర్ల మోహన్ గత కొంతకాలం గా ఏ పని చేయకుండా ఆవరగా తిరుగుతుండడం తో శుక్రవారం ఎక్కోడో ఎవరికో ప్రమా దం జరిగితే వారికోసం వెళతాను అని అనడం తో భార్య పనిపాట లేకుండా తిరు గుతున్నావని మందలించగా ఇద్దరి మధ్య గొడవ పెరిగిందని మధ్యాహ్నం 2 గంటల ప్రాంతం లో ఇంట్లో ని చీర తీసుకొని బయటకు అలిగి వెళ్లిపోయాడని ఎప్పటికి ఇంటికి తిరిగి రాక పోవడం తో అందరం వెతికిన ఆచూకీ దొరకలేదని తెల్లవారి తమకు చెందిన తోటలో వురి వేసుకొని కనిపించినట్లు భార్య అతని తండ్రి చంద్ర శేఖర్ లు తెలిపారని ఎస్ ఐ తెలిపారు మృతుని తండ్రి చంద్ర శేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



**బాడంగి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆసరా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు నమోనా చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అధికారులకు వస్తేనే అభివృద్ధి సంక్షేమ పథకాలు

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** వైకాపా రానున్న ఎన్నికల్లో కూడా అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతాయని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రెల్లివలస, చల్లవానితోట, కుమిలి, చోడమగ్రహారం గ్రామాల్లో రూ.1.68 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవాలను నిర్వహించారు. వైకాపా ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ ఉద్యోగుల నియామకాలను చేపట్టడంతో పాటు గ్రామ వాలంటీర్లను కూడా నియమించి గ్రామాల్లో పూర్తిస్థా యిలో సేవలను అందించినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇన్ని అభివృ ద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మో హన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టాకే అది సాధ్యమైంది అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కళ్యాణి, వైకాపా మండల



అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జె సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, చైర్మన్ అరుణకుమారి, వైస్ ఎంపీపీలు చంటి రాజు, రమేష్, ఎంపీడీవో రాధిక, తాసిల్దార్ ప్రవల్లిక, సర్పంచులు కొత్తకోట శ్రీరాములు, మామిడి అప్పయ్యమ్మ, ఇజ్రోతు అప్పలరాజు, దేశెట్టి గణేష్, తోంపల సీతారాం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోటరి బస్ షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ప్రయాణికులు సౌకర్యార్థం,ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేందుకు వీలుగా బొబ్బిలి పట్టణంలో గల వాటర్ ట్యాంక్ జంక్షన్ వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై బస్ షెల్టర్ శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు కోసం సొంత నిధు లు వెచ్చించి బస్ షెల్టర్ ఏర్పాటు చేసినందుకు గాను రోటరీ క్లబ్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,రోటరీ క్లబ్ అధ్యక్షుడు జె.సి.రాజు, తూముల కార్తీక్, వార్డు కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగులకు ఉచిత ఉపకరణాలు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** దివ్యంగులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం బొబ్బిలి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆయన చేతులు మీదుగా దివ్యంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బొబ్బిలి డివిజన్ లో నిర్వహించిన ఎంపిక శిబిరాల్లో దివ్యంగుల వివరాలు సేకరించి వారందరికీ ప్రస్తుతం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన బొబ్బిలి వాలీబాల్ టీం



**బొబ్బిలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర లో భాగంగా జిల్లా స్థాయిలో బొబ్బిలి నియోజవర్గ వాలీబాల్ టీం విన్నర్గా నిలిచి రాష్ట్రస్థాయికి క్వాలిఫై అయ్యిందని బొబ్బిలి పిండి నల్ల వెంకట నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి లో జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీల లో వాలీబాల్ తరపున గెలుపొందడం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీ కి ఎంపికైనట్లు తెలిపారు.

# సూర్య విజయనగరం

## తహాశీల్దార్ రమణయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్న బొబ్బిలి రెవెన్యూ అధికారులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** ఇటీవల హత్యకు గురయిన బొండపల్లి తహసీల్దార్ రమణయ్య మృతికి సంతాప సూచకంగా శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బొబ్బిలి రెవెన్యూ అధికారులు నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి సాయికృష్ణ, గౌరీ శంకరరావు, వీఆర్వో లు, విఆర్ఎలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ జవాన్‌కు

# ఎమ్మెల్యే శంబంగి అభినందనలు



**బాడంగి, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని ముగడ గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ తెంటు గౌరీశ్వరి ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారు. గత నెల 26వ తేదీన న్యూఢిల్లీలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో సీఆర్పీఎఫ్ మహిళ జవాన్లు తరుపున నిర్వహించిన మార్చ్ లో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచినందుకు గాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఆమెను బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అభినందించారు.ఆమె కు అవార్డు రావడం ఆనందించదగ్గ విషయమని,తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చందులూరు ఉన్నత పాటశాలలో

# పని చేయని ఆర్ ఓ ప్లాంట్

### మంచి నీటి కోసం ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** మండలం లో ని చందులూరు ఉన్నత పాట శాలలో పిల్లలకు మంచి నీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ పని చేయగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు మధ్యాహ్నం పూట మంచి నీటి కోసం స్కూల్ కి అనుకోని రోడ్ అవతల వున్నా బోరింగ్ వద్దకు విద్యార్థులు లైన్ గా వెళుతున్నారు దీనితో ఎప్పుడు ఏ వాహనం వస్తుందో ఎవరికీ ఏ మౌతుందో అని విద్యార్థుల తల్లి దండ్రులు బయపడు తున్నారు ప్రభుత్వము లక్షలు ఖర్చుపెట్టి నాడు నేడు ద్వారా పాటశాలలను సుందరీకరించి అన్ని వసతులు కల్పించింది అయితే ఇలా కొ న్ని చోట్ల ఆర్ ఓ ప్లాంట్స్ మొరాయించడం వీటిని బాగు చేసేందుకు విద్యాశాఖ అధికారులు పెద్ద చొరవ చూపక పోవడం తో విదార్థులు ఇబ్బంది పడుతున్నారు అలాగే మరుగు దొడ్ల వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉన్నట్లు సమాచారం ఈ సమ స్యల పై ఎచ్ ఎం ఆర్ గోవిందరావు ని వివరణ అడుగగా ఆర్ ఓ ప్లాంట్ పంపింగ్ అవడం లేదని సంబంధిత అదికారులకు తెలి యజేశామన్నారు ఏది ఏమైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల పరిస్కారం పట్ల శ్రద్ధ చూపాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

# సూర్య పార్వతీపురం

## తెదేపాకు మద్దతుగా

# 40 కుటుంబాలు పార్టీలో చేరిక

### సాథరంగా స్వాగతించిన ఇన్చార్జి విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు అధినేత దూరదృష్టి రాష్ట్ర భవిష్యత్తు పై ఉన్న విజన్ ను ఆకర్షించి పార్వతీపురం నియోజకవర్గ సీతానగరం మండలం గాదెల వలస,బొమ్మికపాడు,జానుమల్లువలస పంచాయతి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. శనివారం ఉదయం ఆ పార్టీ పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పార్టీ కండువాలను కప్పుకొని చేరారు. వారందరికీ బోనెల సాధరంగా పార్టీలోకి ఆహ్వానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నాయకుడు నుండి దిగువ స్థాయి కార్యకర్త వరకు అందరూ కుటుంబ సభ్యులు మాదిరిగానే ఉంటారని సమన్యాయం సమాన అవకాశాలు సముచిత స్థానం అందరికీ దక్కుతుందని అందులో సందేహం లేదని అన్నారు. పార్టీ పటిష్టతకు అందరూ కలిసిమెలిసి కష్టపడి పని చేయాలని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా ఐకమత్యంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. కొత్తగా చేరిన కుటుంబాలు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన కోటముల మినీ మేనిఫెస్టో పార్టీని దగ్గరికి చేర్చాయని చంద్రబాబు నాయుడు సుదూర దీర్ఘ దృష్టి గల నాయకుడిగా నమ్మి ఆయన విజన్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో విజయ్ చంద్ర నాయకత్వానికి మద్దతు తెలుపుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అభ్యర్థి గెలుపుకు కంకణ బద్ధులమై ఉంటామని భరోసా పలికారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ను కలిసిన

# ఐటిడిఎ పీవో కల్పనా కుమారి



**సీతంపేట, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గా నూతనంగా నియమించబడిన మనజీర్ జిలానీ సమూన్ ను ఐటిడిఎ పీవో కల్పనకుమారి శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతంపేట, ఐటిడిఎకు సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి పీవో కలక్టర్ కు వివరించారు.

# తహశీల్దార్ రమణయ్య హత్యను ఖండిస్తున్నాం

## ఏపీ రెవెన్యూ అసోసియేషన్



**పార్వతీపురం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రూరల్ మండలం తాసిల్దార్ రామన్న యాత్రను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వం కారకులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ రెవెన్యూ అసోసియేషన్ సంతాప తీర్మానాన్ని చేపట్టింది. శనివారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్ డి సి జి కేశవ నాయుడు ఆధ్వర్యంలో అసోసియేషన్ సమావేశమై ముందుగా మృతుడు రమణయ్య పట్ల విచారంతెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు కొన్ని డిమాండ్లను ఉంచారు. వాటిలో ఎక్కువ భూవివాదాలతో చేసుకున్న మండల పరిధిలో పనిచేస్తున్న తాసిల్దారులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని, రమణయ్య కుటుంబనికి తక్షణం న్యాయం చేయడంతో పాటు బాధితులు పట్ల కేసు నమోదు చేసి కఠిన చర్యలకు సిఫార్సు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి చంద్రమౌళి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక, శారీరిక, ఆరోగ్యంపై అవగాహన సదస్సు

## నీడ్ స్వచ్ఛంద సంస్థ



**పాచిపెంట, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలో పి కోన వలస ఆంధ్ర ప్రదేశ్ గురుకుల రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో శనివారం నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎమ్ పవర్ ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సౌజన్యంతో మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండాలని, ఉన్నత స్థాయిలో ఉండాలని, క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలని అలాగే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించడమే కాకుండా మానసిక శారీరక ఆరోగ్యంపై 482 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడు స్వచ్ఛంద సంస్థకు చెందిన ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు కే మోహన్ రావు, పి కనక రత్నములు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జె ఎస్ కె రాజు మరియు సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ కు పుట్టింటిగా ఆంధ్ర రాష్ట్రం

## నిమ్మక జయక్రిష్ణ



**పాలకొండ, జనవరి 3, మేజర్‌న్యూస్:** గంజాయి స్మగ్లింగ్ కు పుట్టింటిగా ఆంధ్ర రాష్ట్రం మారిపోయిందని పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ విమర్శించారు .యథో రాజా...తథా ప్రజా అంటా రు.. ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు అవడం తో రాష్ట్రం లో వనరులన్నీ దోపిడీ కి గురై అరాచకం రాజ్య మేలుతోంది అన్నారు. తెలుగు దేశం రాష్ట్రానికి కంపెనీ లు తీసుకొస్తే..జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడు. ఇప్పటివరకూ అధికార నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు పోలీసులు కూడా అక్రమ వ్యాపారంలోకి రంగప్రవేశం చేశారన్నారు. రాజకీయ కక్షసాధింపుల కోసం జగన్ కాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యంగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయి 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోంది తెదేపా పాలనలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్...నేడు వైకాపా పాలనలో స్మగ్గింగ్ లో ముందు వరుసులో నిలవడం సిగ్గుచేటు అని..ఈ సందర్భంగా జయక్రిష్ణ తీవ్రంగా విమర్శించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటిడిఎ పీవో



**పాలకొండ, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఐటిడిఎ పీవో కల్పనకుమారి శనివారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆర్సీయం పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పీవో పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం యొక్క భవనం పాతబడి ఉందని, ఆ స్థానంలో కొత్తగా నిర్మించిన భవనాన్ని పోలింగ్ కేంద్రంగా వినియోగించాలని సూచించారు. అదే విధంగా కొత్తగా కేంటాయించిన పోలింగ్ కేంద్ర భవనం మార్పు గురించి సంబంధిత ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆర్సీయం పోలింగ్ కేంద్రంలో పారిశుద్ధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అనంతరం పరుశురాంపురంలోని ఎంపీపీ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమయ్యే ర్యాంపులు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.ఎన్. పారాపురంలోని ఎంపీపీ పాఠశాల పోలింగ్ కేంద్రం, అరదలి ఎంపియుపి పోలింగ్ కేంద్రాలను పీవో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, ఎంఈవో, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కత్తులకవిటి గ్రామంలో నూతనంగా

# నిర్మించిన రైతు భరోసా కేంద్రాం



**వీరఘట్టం, జనవరి 3, మేజర్‌న్యూస్:** మండలం కత్తులకవిటి గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి , ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీమతి జంపు కన్నతల్లి, ఎంపీపీ దమల పాటి వెంకటరమణ నాయుడు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్రి లీలాప్రసాద్, పిఏసిఎస్ అధ్యక్షులు కర్రి గోవింద రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, సర్పంచ్ శ్రీమతి గేదెల సరోజనమ్మ ఎంపీటీసీ శ్రీమతి కొత్తవలస పరిమళ పాల్గొన్నారు.

